# బీఆర్‌ఎస్ పాలనలోనే తండాలకు గుర్తింపు

## వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

మర్పల్లి, నవంబర్ 17 : బీఆర్‌ఎస్ పాలనలోనే తండాలకు మంచి గుర్తింపు వచ్చిందని, మిషన్ భగీరథతో గ్రామాల్లో తాగునీటి సమస్య తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్‌ఎస్ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.. శుక్రవారం మండల పరిధిలోని జంషదాపూర్, రాంపూర్, కట్టేపహాడ్ తండాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందటంతో పాటు ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తుంటే పక్కన ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఐదుగంటలు మాత్రమే అందిస్తున్నదని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతుల పెట్టుబడికి ఎకరాకు ఏడాదికి రూ.10 వేలు అందిస్తుండగా దాన్ని రూ.16 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళలందరికీ నెలకు సౌభాగ్యలక్ష్మి పథకంతో రూ. మూడు వేల జీవన భృతి, ఆసరా పింఛన్లు రూ.ఐదు వేలు, దివ్యాంగుల పింఛన్లను రూ. ఆరు వేలకు పెంచనున్నట్లు తెలిపారు. తెల్ల రెషన్ కార్డు దారులకు సన్నబియ్యం సరఫరా, అర్హులైన పేద మహిళలకు నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు తెలిపారు. ఇతర పార్టీల వారు చెప్పే మాటలకు మోసపోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటేసి రెండోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మధుకర్, ఎంపీపీ లలితారమేశ్, వైస్ ఎంపీపీ మెహన్‌రెడ్డి, సర్పంచులు నూరొద్దీన్, ఇందిరా అశోక్, కల్పనా శంకర్, ఉప సర్పంచ్ అంజమ్మ, మోహిజ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, ప్రధానకార్యదర్శి రాచయ్య, గ్రామాధ్యక్షుడు అశోక్, షఫీ, సునీల్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పెద్ది అంజయ్య, రవి, రాజు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



రాంపూర్‌లో ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే ఆనంద్





పట్లూర్ తండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మన బతుకులు ఆగమే..

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, నవంబర్ 17 : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మన బతుకులు ఆగమైపోతాయని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గొట్లపల్లి, ధారునివాగుతండా, ఒంటిమామిడి తండా, జయరాంతండా(ఇ), ఉషనాయక్ తండా, గిర్మాపూర్, హన్మాపూర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే బీఆర్‌ఎస్ ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తే సౌభాగ్యలక్ష్మిలో భాగంగా తెల్లరేషన్‌కార్డు ఉన్న మహిళలకు నెలకు రూ.మూడు వేలు, సన్న బియ్యం, వంట గ్యాస్ రూ.400 కు అందించనున్నట్లు తెలిపారు. అలాగే రైతు బంధు రూ.16వేలు, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.15 లక్షల పెంపు, ఆసరా పింఛన్లు రూ. ఐదువేలు, దివ్యాంగులకు ఆరువేల వరకు పెంపు చేయనున్నట్లు తెలిపారు. ఊరు తెలువనోడు, పేరు తెలువనోడు ఎమ్మెల్యేగా పోటీ చేసి కళ్లబొల్లి మాటలు చెప్పి, మనల్ని మోసం చేయడానికి వస్తున్నాడని అలాంటి వారిని నమ్మవద్దన్నారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజూగౌడ్, పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, నాయకులు రమేశ్, నరేశ్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, ఇందూరు ప్రకాశ్, ఇందూరు ఎంపీటీసీ ప్రవీణ్ పటేల్, జనార్దన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్, ఖాజా పటేల్, పుర్యానాయక్, గోపాల్, మేఘనాథ్, రవి నాయక్, మాన్యనాయక్, రాంరెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఎల్లప్ప, పసుల వెంకట్, పాండు నాయక్, చంద్రయ్య, రవి నాయక్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమాకాంత్, ఎల్లప్ప, అంజయ్య, ఖదీర్, మహ్మద్ షబ్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



హన్మాపూర్‌లో మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



గొట్లపల్లిలో ప్రచార సభలో మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



ధారూరు, నవంబర్ 17: మండల పరిధిలోని దోర్నాల్ వాగుపై చేపడుతున్న నిర్మాణ పనులు శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యాయి. అధికారులు వంతెన పనులు వేగవంతం చేస్తున్నారు. బ్రిడ్జి పూర్తి అయితే ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయి. వర్షం కురిస్తే చాలు చాలా ఇబ్బందులు పడాల్సివచ్చేది. పనులు వేగవంతం కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



పెద్దేముల్, నవంబర్ 17: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకొన్నారు. ఇందులో భాగంగా కొందరు విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. అనంతరం పాఠశాలలో సమావేశం నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రాములు, హెచ్ఎం నర్సింహయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హోరాహోరీ ప్రచారం..



తాండూరు, నవంబర్ 17: తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొమ్మిదిన్నరేండ్లల్లో తాండూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



ధారూరు, నవంబర్ 17 : మండల పరిధిలోని అల్లీపూర్, హరిదాస్‌పల్లి గ్రామాల్లో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి సబిత శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ధారూరు జడ్పీటీసీ సుజాతా వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమా పార్వతీ రాజూ నాయక్, అల్లీపూర్ గ్రామ సర్పంచ్ కవితా అంజయ్య, శ్రీనివాస్, గోపాల్, వెంకటయ్య, రాజు, వెంకటేశం పాల్గొన్నారు.



నవాబుపేట, నవంబర్17: మండల పరిధిలోని యావపూర్, మీనాపల్లి కలాన్, అర్కతల, కుమ్మరిగూడ గ్రామాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణీ, జడ్పీటీసీ జయమ్మ, ఎంపీపీ భవాని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పీఏసీఎస్ రాంరెడ్డి, సర్పంచ్‌లు, సీనియర్ నేతలు మల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, ఖదీర్, తల్లారి కుమార్, బుచ్చయ్య పాల్గొన్నారు.

### ఇంటింటికీ ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

బొంరాస్‌పేట, నవంబర్ 17: శనివారం నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని తాసిల్దార్ వెంకటేశ్ బీఎల్‌వోలను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్‌వోల సమావేశంలో ఆయన ఓటరు స్లిప్పుల పంపిణీపై సూచనలు, సలహాలు అందించారు. ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పుతో పాటు సి విజిల్ బుక్ అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రవిచారి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

### ఎన్నికల నిర్వహణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

కులకచర్ల, నవంబర్ 17 : ఈ నెల 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చూడాలని, ఎన్నికల నిర్వహణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ జైలాక్సో అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీధర్‌తో మండలంలో ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్ల గురించి చర్చించారు. మండలంలో ఎన్నికల ఏర్పాట్లు, తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తల గురించి తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెర్ప్-డీఆర్డీఏ అడిషనల్ పీడీ నర్సింహులు పాల్గొన్నారు.

### నేడు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

కులకచర్ల, నవంబర్ 17: కులకచర్ల మండలంలో శనివారం పరిగి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి తెలిపారు. మండల కేం ద్రం కులకచర్లతో పాటు తిర్మలాపూర్, చాపలగూడెం, ఇప్పాయిపల్లి, రాం పూర్, కుస్మసముద్రం, గోరిగడ్డతండా, అనంతసాగర్, పుట్టపహాడ్ గ్రామా ల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.